

## నూతన గ్రంథాలయ భవనం పరిశీలన

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలో నూతనంగా గ్రంథాలయ భవనాన్ని నిర్మించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు లు గ్రంధాలయ భవనాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో జరిగిన పనులను, కావాల్సిన వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా నిర్మించిన గ్రంధాలయ భవనం ఎంతోమంది విద్యార్థులు, వృద్ధులు, తదితర పేపర్ ఇతర పుస్తకాలు చదవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. భవనానికి ముందు ప్రహరిగొడ, కింద కాంక్రిట్, కిటికీలకు రక్షణగా గ్రీల్స్, ముందు గేట్‌పై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి కావాల్సిన వసతులను ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది హుస్సేన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లారెడ్డిగూడెం- రేవూరు రోడ్డు పనులు పూర్తి



**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మల్లారెడ్డిగూడెం నుండి రామాపురం వరకు నిర్మించ తలపెట్టిన డబుల్ రోడ్డు పనులు ప్రస్తుత శరవేగంగా జరుగుతున్నాయి. ఎట్టకేలకు రేవూరు వరకు పనులు పూర్తయ్యాయి. రాష్ట్రమంత్రి వర్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపు మేరకు గ్రామ గురవయ్య రోడ్డు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం రేవూరు వరకు పూర్తయిన నేపథ్యంలో గతంలో నిలిపివేసిన బస్సు సౌకర్యాన్ని వెంటనే పునరుద్దరించాలని సర్పంచ్ గురవయ్య అధికారులను కోరారు. ప్రస్తుతం రోడ్డు పనులు పూర్తి కావడంతో ఆర్టీసీ అధికారులు స్పందించి కోదాడరేవూరు మల్లారెడ్డిగూడెం లకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండలంలోని రామన్నగూడెంలో గ్రామ మహిళా సమాఖ్య (సంఘబంధం) భవనం నిర్మాణ పనులకు శుక్రవారం గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విబిజిరామ్‌జి పథకం ద్వారా విడుదల చేసిన రూ.10లక్షలతో ఈ భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ భవన నిర్మాణం కోసం స్థలాన్ని దాతృత్వంతో అనిరెడ్డి లక్ష్మి కాంత రెడ్డి విరాళంగా అందజేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ కుమార స్వామి, ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, సంఘబంధం అధ్యక్షురాలు రేఖల రాణి పాల్గొన్నారు.



## రైతు భరోసా, రుణమాఫీ నిధులను విడుదల చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా చెప్పుకుంటున్న రెండు లక్షల రూపాయల రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయకుండా రైతాంగాన్ని మోసం చేస్తోందని, పెండింగ్‌లో ఉన్న వారందరికీ వెంటనే రుణమాఫీని పూర్తి చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఎం రాష్ట్ర నాయకుడు డబ్బీకార్ మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితమై రైతులను దగా చేస్తోందని మండిపడ్డారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రైతు భరోసా ఇస్తున్నామని గొప్పలు చెప్పడం తప్ప, ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న రెండు విడతల రైతు భరోసా నిధులను విడుదల చేయకపోవడం దారుణమన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, బోర్లలో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లోని ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టులు నిండాయని, వాతావరణ శాఖ సూచనల ప్రకారం నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని కోరారు. శ్రీశైలం రిజర్వాయర్‌లోకి వస్తున్న వరద నీటిని నిల్వ చేయకుండా పోతిరెడ్డిపాడుకు విడుదల చేయడం సరికాదన్నారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటా ప్రకారం నీటి విడుదల షెడ్యూల్‌ను తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## బిసిలపై వివక్ష తగదు- పోగుల సైదులుగౌడ్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాంగ్రెస్ పార్టీలో అగ్ర వర్ణ నాయకులకు ఒకలా, బడుగు బలహీన వర్గాల నాయకులకు మరోలా ప్రాధాన్యత ఇవ్వడం సరికాదని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగుతోందో లేక రెడ్ల ప్రభుత్వం నడుస్తోందో అర్థం కావడం లేదని ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల ఒక బీసీ మహిళ ప్రభుత్వంపై, రేవంత్ రెడ్డిపై విమర్శలు చేసినంత మాత్రాన ఆమెపై చర్యలు తీసుకోవాలని, మంత్రి పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేయడం సిగ్గుచేటన్నారు. గతంలో రెడ్డి సామాజికవర్గానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శించినప్పుడు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ లోని బీసీ, బహుజన నాయకులు ఆత్మగౌరవంతో మెలుగుతూ బహుజనులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## గిరిజన విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గిరిజన విద్యార్థుల విద్యా సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ కోటియానాయక్ డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నిలిచిపోయిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ కోటియానాయక్ నాయకత్వం వహించారు. ఈ ఆందోళన కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు ఇందల్ రాథోడ్, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు వెంకట్ బంజారా, జాతీయ ప్రధాన కార్యదర్శి మూడ్ బాలాజీ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావూరి రవీందర్ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సైదా నాయక్, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మనన్ కుమార్ మిశ్రా రాజీనామా చేయాలి



**ప్రజాపక్షం/రామన్నపేట :** బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా అనుసరిస్తున్న ఏకపక్ష, అప్రజాస్వామిక, రాజకీయ పక్షపాత వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయన వెంటనే బీసీఐ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. రామన్నపేట కోర్టు ఆవరణలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనన్ కుమార్ మిశ్రా పద్నాలుగు సంవత్సరాలకు పైగా బీసీఐ చైర్మన్గా కొనసాగుతూ, చట్టబద్ధమైన ప్రజాస్వామిక సంస్థలో అధికారాన్ని వ్యక్తిగతంగా కేంద్రీకరించడం అభ్యంతరకరమన్నారు. బీసీఐ ఏ రాజకీయ పార్టీకి లేదా ప్రభుత్వానికి అనుబంధ సంస్థ కాదని, దేశంలోని న్యాయవాదులందరికీ ప్రాతినిధ్యం వహించాల్సిన స్వతంత్ర చట్టబద్ధ సంస్థ అని పేర్కొన్నారు. బీసీఐ అధికారిక పదవిని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించడం సంస్థ స్వతంత్రతను, విశ్వసనీయతను దెబ్బతీస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య,జిల్లా కమిటీ సభ్యులు యాదాసు యాదయ్య, గడ్డం నరసింహ,వీరమల్ల నర్సింహ,అంతటి రమేష్, అంకం నరేష్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ట్రైకార్ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాది పొందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన వారు, కోర్సులను మధ్యలోనే ఆపివేసిన విద్యార్థిని, విద్యార్థులకు కూడా ఈ అవకాశం ఉందన్నారు. ఉచిత భోజన, వసతి సౌకర్యాలతో వివిధ కోర్సులలో 3 నుండి 6 నెలల పాటు శిక్షణ కల్పించి అనంతరం ఉపాధి అవకాశాలు కల్పించబడుతుందని పేర్కొన్నారు. 1.కొత్తగూడెం ఫ్రూట్ మార్కెట్ దగ్గర, పిగలీపూర్(వి), రామోజీ ఫిల్మ్ సిటి దగ్గర, రంగారెడ్డి జిల్లా, 2.వైటిసి, దేవరకొండ యందు ఇట్టి శిక్షణా సెంటర్లు ఉన్నట్లు వివరించారు. ఇట్టి ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ఆసక్తి గల వారు తేది. 25.08.2026 వరకు ప్రభుత్వ గిరిజన బాలుర కళాశాల వసతి గృహం, కోదాడ (ఎ), (సెల్. 9912739723) లేదా ప్రభుత్వ గిరిజన బాలుర కళాశాల వసతి గృహం, సూర్యాపేట (సెల్ 9505767833) యందు పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల కృషి



**ప్రజాపక్షం/చివ్వెంల :** పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కెజిబివి పాఠశాలను ఆయన సందర్శించి పాఠశాలకు రూ.14వేల విలువైన మైక్‌సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకొని మాట్లాడుతూ పాఠశాలను దత్తత తీసుకొని స్ప్రెడ్ ఇండియా సంస్థ చైర్మన్, మా సోదరుడు పటేల్ శ్రీధర్ రెడ్డి సహకారంతో విద్యార్థినిలకు ఎలాంటి వసతుల లోటు లేకుండా చేస్తానని ప్రకటించారు. పాఠశాలలో ప్రధానంగా ఉన్న నీటి సమస్యను తక్షణమే పరిష్కరిస్తానని, పాఠశాలకు కోతుల బెడద లేకుండా గ్రిల్ సౌకర్యం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల ఎస్ఓ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సమాజంలో ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి కోరారు. సైంటిఫిక్ టెంపర్ డే సందర్భంగా శుక్రవారం జన విజ్ఞాన వేదిక తెలంగాణ నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జెవివి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన మహాత్మా జ్యోతిభాపూలే బీసీ గురుకుల పాఠశాలలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి హాజరై మాట్లాడగా, జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు వాలుగొండ వెంకటేశ్వర్లు విద్యార్థులకు పలు సైన్స్ ప్రయోగాలు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి భద్రయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ఒంటెపాక నగేష్, ఉపాధ్యాయులు రవి నాయక్, సతీష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్షలను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఈనెల 25న అన్ని డిపోల వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగు నిరాహార దీక్షలను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ కోరారు. శుక్రవారం పట్టణంలోని సూర్యాపేట డిపో గేట్ ఎదుట దీక్షల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఆర్టిసి సమ్మె చర్చ సందర్భంగా అనేక అంశాలను ప్రభుత్వం, యాజమాన్యాలు అంగీకరించినవి నేటికి అమలుకు నోచుకోకపోవడం విడ్డూరం అన్నారు. అంగీకరించిన అంశాలను అమలు చేయడం కోసం మళ్ళీ ధర్నాలు, నిరాహార దీక్షలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఈ కార్యక్రమంలో మాచర్ల భాస్కర్ రెడ్డి, విప్లవ రెడ్డి, ఇంద్రయ్య, సైదులు, జి.ఎం.రావు, అంజద్ నాయక్, నాగేశ్వర్, వెంకన్న, గౌతమి, దంతేశ్వరి, సరిత, మౌనిక, శృతి,





## ఎఐటియుసి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండల కేంద్రంలో ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కర పత్ర ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు పూలమోని శంకర్, దుబ్బాక సంజీవ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన భువనగిరి పట్టణంలో జరిగే జిల్లా మహాసభలను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, ఏఐటిసి మండల గౌరవ అధ్యక్షుడు చిలివేరు అంజయ్య, గిరి, నరసింహ, గాలయ్య, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## పచ్చదనంతో ప్రశాంతత



**ప్రజాపక్షం/రామన్నపేట** : పచ్చదనంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో వైద్యులు,వైద్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మొక్కలు కార్బన్ డయాక్సైడ్ను పీల్చు కుని స్వచ్ఛమైన ఆక్సిజన్ను అందిస్తాయి.దీంతో దుమ్ము, కాలుష్యం తగ్గుతుంది. ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రశాంతమైన వాతావరణం, స్వచ్ఛమైన గాలి అందించడమే మా లక్ష్యం' అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా.సదాఫ్ ఫాతిమా, డా.లావణ్య, డా.జైనబ్ సుల్తానా,నర్సింగ్ సూపరింటెండెంట్ నిర్మల ఆనంద్,హెడ్ నర్స్ సోలి, సిబ్బంది సాయితేజ, సత్య నారాయణ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడికి నివాళులు

**ప్రజాపక్షం/రామన్నపేట** : మండల పరిధిలోని ఇంద్ర పాలనగరం గ్రామంలో బోదాసునాగరాజు (యాద య్య)అనారోగ్యంతో మరణించగా తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం జేఏసీ కార్యదర్శి,గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్,మృతుదేహానికి పూలమాలవేసి నివా ళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వరికుప్పలస్వామి, రేపాక పారిజాత యాదయ్య, పుట్టల లక్ష్మమ్మ, ముత్యాలు, యువనా యకులు సింగణబోయిన గణేష్ యాదవ్, మాజీ ఏఎంసి డైరెక్టర్ మందడి విద్యాసాగర్ రెడ్డి, మంటి లింగస్వామి, రాస వెంకటేష్, మందడి శ్రీధర్ రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ గర్ధాస్ కరుణాకర్ పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : సూర్యాపేట జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ కానిస్టేబుల్ అండ్ హెడ్‌కానిస్టే బుల్ ఎన్నికలు శుక్రవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగాయి. జిల్లా టాస్క్‌ఫోర్స్ ఆఫీసర్ స్టీవెన్ సన్, సూర్యాపేట ఎక్సైజ్ సిఐ మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా కెవివి సాగర్, జనరల్ సెక్రటరీగా మేడవరపు శ్యామ్ కుమార్, కోశా ధికారిగా వేణుగోపాల్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షు లుగా అఫ్సర్ అలీ, ఉపాధ్యక్షులుగా పుట్టా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా వసంత, ప్రచార కార్యదర్శిగా కె. గోపిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ ఉమా, బి. భవానిలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కెవివి సాగర్, జనరల్ సెక్రటరీ మేడవరపు శ్యాంకుమార్ మాట్లాడుతూ తమ ఎన్నికలకు సహక రించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టే బుల్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లాలోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ కాని స్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ వచ్చేంత వరకూ పోరాటం ఆగదు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ వచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని మాజీ మార్కెట్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద బుల్లెట్ ట్రైన్ కోసం రిలే నిరాహార దీక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేయడం వల్ల జిల్లా ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వ్యాపార, పారి శ్రామిక రంగాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుం దన్నారు. ఎన్నో ఏండ్లుగా సూర్యాపేట ప్రజలు రైలు మార్గం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం గుర్తించి బుల్లెట్ ట్రైన్ మార్గం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు.



సూర్యాపేటకు రైలు వచ్చే వరకు ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. రైలు మార్గం సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, డిసిసి కార్యదర్శి నేరెళ్ల మధు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహ నిర్మాణానికి భూమిపూజ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లాలో ఉన్న మున్నూరు కాపు కుల బంధువులందరూ విద్యార్థుల కోసం నిర్మించే హాస్టల్ భవన నిర్మాణంలో పాలుపం చుకోవాలని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ పిలుపునిచ్చారు.శుక్రవారం నల్ల గొండ పట్టణంలోని ఎన్ఆర్ఎస్ గార్డెన్స్ సమీపంలో మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహ ట్రస్టు భవన నిర్మాణం కోసం ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు నేతి రఘుపతి ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసా గర్,మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి వారు మాట్లాడుతూ ఈ భవన నిర్మాణం కోసం నిధులు సేకరించేందుకు తాము సహకరిస్తామని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థుల కోసం హాస్టల్ సదుపాయం కల్పిస్తామని అన్నారు. నల్లగొండ జిల్లాలో ఉన్న మున్నూరు కాపు కుల బంధువులం దరూ ఈ భవన నిర్మాణంలో భాగస్వాములు కావా లని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్య దర్శి తోకల వెంకటకృష్ణ,కోశాధికారి నేతి ఉమామహే శ్వర్,గౌరవ అధ్యక్షుడు కాటం సునీల్, ఉపాధ్యక్షుడు మేకల వెంకన్న, సహాయ కార్యదర్శి రామగిరి వెంకటే శ్వర్లు,కార్యవర్గ సభ్యులు కంచనపల్లి జవహర్ లాల్,నాగులంచ స్వామి,ట్రస్ట్ బోర్డు సభ్యులు వాసు దేవుల వెంకట నరసయ్య పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత

**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము;** నేరేడు గొమ్ము మండలం కేతేపల్లి గ్రామంలో సిఆర్ఆర్ఎస్‌సిపి నిధులు రూ. 10ల క్షల వ్యయంతో నూతనంగా నిర్మించ నున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్ర వారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ బాలునాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామ ప్రజలకు మెరుగైన రవాదారి సౌక ర్యాలు కల్పించడంతో పాటు రైతులు పంట పొలా లకు రాకపోకలు సులభతరం చేసేందుకు అవసర మైన రోడ్డు సౌకర్యాలను కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ ప్రజలతో ఎంఎల్ఏ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని రోడ్లు, తాగునీటి, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్యగౌడ్, మండల అధ్యక్షులు బిక్కు, జిల్లా కార్యదర్శి కృష్ణయ్య, సర్పంచ్ పద్మ బీమ్ సింగ్, యుగేందర్‌రెడ్డి, పాపానాయక్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సుధాకర్, కొండల్‌రెడ్డి, సర్పం చ్‌లు, ఉప సర్పంచులు, సురేందర్‌రెడ్డి, హేమ్లా, ఆంజనేయులు, జలంధర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు, శంకర్, వార్డు సభ్యుల స్వామి, రాము, రమేష్, బాషా, మధు పాల్గొన్నారు.



## దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామ కానికి అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. భీమార్జునరెడ్డి శుక్రవారం తెలి పారు. ఈ మేరకు కళాశాల కార్యాలయంలో వివరాలు అందజే శారు. కామర్స్ బిఎఫ్ఎస్ఐ విభాగంలో 1, తెలుగు సబ్జెక్టులో 1 ఖాళీ పోస్టు ఉన్నట్లు చెప్పారు. సంబంధిత సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యు యేషన్ 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హతలతో పాటు బోధనానుభవం ఉన్న అభ్యర్థులకు ఎంపికలో ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ విద్యా అర్హతల ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 24వ తేదీ లోపు కళాశాల కార్యాలయంలో నేరుగా వచ్చి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈ నియామకాల ప్రక్రియ అంతా కళాశాల విద్య కమిషనర్ జారీ చేసిన అధికారిక ఉత్తర్వులకు, నిబంధనలకు లోబడి పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని కోరారు.

## మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : మనస్థాపనతో యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం కనుముకుల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ జె జగన్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు దేవిశ్రీ ప్రసాద్ (20) కనుముకుల గ్రామ నివాసి. ఫ్యాబ్ సిటి లో ప్రైవేట్ జాబ్ చేస్తూ, మానసిక పరిస్థితి బాగాలేక, మనోవేదనకు గురవుతూ అవుతూ బుధవారం డ్యూటీ కి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చి, రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. కుటుం బ సభ్యులు అతనిని వెంటనే 108 అంబ్యులెన్స్ లో వనస్థలిపురం గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళగా, డ్యూటి డాక్టర్ పరీ క్షించి మృతి చెందినట్లు అని నిర్ధారించి చెప్పగా, మృతిని తల్లి చుక్క అనురాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృత దేహాన్ని శవ పరీక్ష అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

## ఉత్తమ సేవలతోనే గౌరవం



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తేనే సమా జంలో ప్రభుత్వ ఉద్యోగులకు గౌరవం లభిస్తుందని ఎస్సీ,ఎస్టీ ఉపా ధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న చౌటుప్పల్ తహశీల్దార్ వీరబాయి ని శుక్రవారం సన్మా నించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యో గులు ప్రజలకు నిస్వార్థంగా సేవలు చేయడంతో మెరుగైన సమా జం నిర్మాణం అవుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి మంకాల లింగస్వామి,నాయ కులు ప్రశాంతి,కోటేశ్వర్,ఉపసర్పంచ్ బోయ సదానందం,ఎమ్మా ర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశంకు కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/రామన్నపేట** : యాదాద్రి జిల్లా రామన్న పేట మండలం బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ లాయర్ గంపల జీవన్ రెడ్డి యాదాద్రి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా జిల్లా అధికారుల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాల జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యునిగా తనకు అవకాశం కల్పించినందుకు ప్రభుత్వ విప్ నకిరే కల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు కృతజ్ఞతలు తెలిపారు. రామన్న పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న జగన్మోహన్‌కు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డికి, కాంగ్రెస్ బోగారం గ్రామశాఖ అధ్యక్షులు మద్దెలపురి ఐలయ్య పాల్గొన్నారు.

## ఆడ బిడ్డ పెళ్ళికి కానుక

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రేణుక కి. శే బిక్షపతి కుమార్తె బాకి కళ్యాణి కరుణాకర్ వివాహా వేడుక శుక్రవారం కొల్లూరు కేసిఆర్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈవివాహ కార్యక్రమానికి మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ హాజరై ఫౌండేషన్ తరుపున పెళ్లి కూతురు కానుకగా రూ. 5016లను అందజేశారు. ఈకార్యక్రమంలో రాజు, రామ్, మల్లేష్, శోభన్‌బాబు, సుమన్, మహేందర్, నవీన్, ప్రవీణ్, ప్రశాంత్, సోములు, మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికి చెందిన మానుపాటి ఎల్లయ్య అనారోగ్యంతో శుక్రవారం మరణించడంతో విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు ధ్యాప కృష్ణారెడ్డి గ్రామ సర్పంచ్ గద్వాల ఉపేందర్ ద్వారా ఎల్లయ్య కుటుంబానికి రూ. 10వేలను ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాలదాస్ యాదగిరి, కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సునీల్‌రెడ్డి, వార్డు సభ్యులు ఆంజనేయులు, శంకరయ్య, స్వాతి రమేష్‌రెడ్డి, చంద్రు, శాంతమ్మ, సుధాకర్ యాకమ్మ, ఉషా ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు యాకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి, తదితరులు ఉన్నారు.

## పరిశుభ్రత పాటించాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** పరిసరాల పరిశుభ్రతతో అనారోగ్యం దూరం అవుతుందని మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ కుమార్ సూచించారు.శుక్రవారం పట్టణంలోని 13వ వార్డులో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.దోమలు లార్వాలను,ఈరులను వృద్ధి చేసే నిల్వనీటిని ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు.తమ ఇళ్లలోని పాత కూలర్లు,ఫ్రిజ్ ట్రేలు,పాత టైర్లు, కొబ్బరి చిప్పలు,పనికిరాని డబ్బాలలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ అజ్మీర కిరణ్,పర్యావరణ ఇంజనీరు నాగరాజు,మున్సిపల్ సిబ్బంది,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు,నకిరేకల్ నియోజకవర్గ టీఆర్ఎస్‌వీ మాజీ అధ్యక్షుడు చిరబోయిన సత్యనారాయణ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఉద్యమకారులు,టీఆర్ఎస్‌వీ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడతానన్నారు. ఈకార్యక్రమంలో శివ,నార్కట్‌పల్లి రమేష్,జనసేన పార్టీ అధ్యక్షుడు విక్రమ్,రాము పాల్గొన్నారు.



# పారిపోయిన బాలుడిని కాపాడిన పోలీసులు




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణంలోని ఎస్‌సి హాస్టల్‌లో ఉంటూ 6వ తరగతి చదువుతున్న బాలుడు చదువు ఇష్టం లేక హైదరాబాద్‌కు పారిపోతుండగా పోలీసులు కాపాడారు హాస్టల్‌లోని బాలుడు ఎవరికీ చెప్పకుండా నల్లగొండ నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సు ఎక్కాడు.ఈ విషయంపై 112 కు సమాచారం అందడంతో నల్లగొండ రూరల్ ఎస్ఐ శివ ప్రసాద్ తక్షణమే స్పందించారు.కానిస్టేబుళ్లు రమేష్,అనిల్, హోంగార్డు వెంకన్నలతో కలిసి ఐటీ టవర్ వద్ద బస్సును ఆపి బాలుడిని కిందకు దింపారు.విచారించగా అతని పేరు బలుపాటి బాలు అని, స్వస్థలం డిండి మండలం గోనబోయినపల్లి గ్రామమని,చదువు ఇష్టం లేక హైదరాబాద్ వెళ్తున్నానని చెప్పాడు.వెంటనే పోలీసులు అతని తండ్రికి సమాచారం అందించి,1098 చైల్డ్ లైన్ ద్వారా పిల్లల సంరక్షణ అధికారులకు సమాచారం ఇచ్చారు.అనంతరం పిల్లల సంరక్షణ అధికారుల ద్వారా బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు.బాలుడిని కాపాడిన రూరల్ పోలీసులను పలువురు అభినందించారు.

## మనన్ కుమార్ మిశ్రా వెంటనే రాజీనామా చేయాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :**బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా అనుసరిస్తున్న ఏకపక్ష,అప్రజాస్వామిక,రాజకీయ పక్షపాత వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య అన్నారు.శుక్రవారం నల్లగొండ జిల్లా కోర్టు ముందు ఐలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు."మనన్ కుమార్ మిశ్రా 14 ఏళ్లుగా చైర్మన్‌గా కొనసాగుతూ అధికారాన్ని వ్యక్తిగతంగా కేంద్రీకరించారు.బిసిఐ ఏ పార్టీకి అనుబంధ సంస్థ కాదు.ఇది న్యాయవాదులందరికీ ప్రాతినిధ్యం వహించే స్వతంత్ర సంస్థ.దాని లెటర్‌హెడ్‌ను రాజకీయ ప్రకటనలకు వాడటం సరి కాదు.నల్సార్ 2026 బ్యాచ్ విద్యార్థులను న్యాయవాదులుగా నమోదు చేయవద్దని ఆదేశించడం చట్ట విరుద్ధం.ఎన్నికల్లో ఓడిన వారిని నామినేషన్ల ద్వారా తీసుకురావడం,న్యాయ కళాశాలల అనుమతుల్లో అవకతవకలపై స్వతంత్ర విచారణ జరపాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పందెనపల్లి బ్రహ్మచారి,నాయకులు డి.నర్సాజి,భీమగాని గణేష్,ఎన్.రాములు,పి.శేఖర్,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విడిఎన్ కన్వెన్షన్ ప్రారంభించిన గుత్తా, బాలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ సమీపంలో దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్త్య దేవేందర్‌నాయక్ నిర్మించిన విడిఎన్ ఏసి కన్వెన్షన్ హాల్‌ను శుక్రవారం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్‌లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల కేంద్రం వ్యాపార పరంగా రోజురోజుకు అభివృద్ధి చెందడం శుభ సూచకం అని అన్నారు. అనంతరం వడ్త్య దేవేందర్, గుత్తా సుఖేందర్‌రెడ్డి, బాలునాయక్, డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్, ప్రజా ప్రతినిధులను, బంధుమిత్రులను శాలువాలతో సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఆర్డివో వడ్త్య శక్రునాయక్, దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆలంపల్లి నర్సింహా, మార్కెట్ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి వేమన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు పందుల వెంకటయ్య, పసునూరి యుగేందర్‌రెడ్డి, రవినాయక్, గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన సివిల్ జడ్జి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండల కేంద్రంలో గల వయోవృద్ధుల ఆశ్రమ సంఘాన్ని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు సివిల్ జడ్జి మాధవి లత సందర్శించి సంఘ సభ్యులతో సంభాషించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయోవృద్ధులు సేవలను గుర్తించి రెడ్ క్రాస్ సొసైటీ వారికి అందించే సహాయం ఎంతో అద్భుతం అని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్ రెడ్, క్రాస్ సొసైటీ ప్రతినిధి బాలాజీ ఉపాధ్యక్షులు ఎర్ర మనోహర్, బండారు ఆగమయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి బోర లింగారెడ్డి పాల్గొన్నారు.



## తీజ్ ఉత్సవ వేడుకకు రూ.30వేల విరాళం

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణంలోని రామ్ రామ్ బంజారా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తీజ్ వేడుకలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుల కేతావత్ బిల్యానాయక్ ఉత్సవ కమిటి సభ్యులకు రూ. 30వేల విరాళం అందజేశారు. ఉత్సవ కమిటి సభ్యులు వంశీ, జాను, శ్రీధర్, ప్రకాష్, మకట్‌లాల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





## భూ రీ సర్వేతో రైతులకు మేలు

**ప్రజాపక్షం / నాంపల్లి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే కార్యక్రమం ద్వారా గ్రామాల సరిహద్దుల నిర్ణయం,పాత రికార్డుల నవీకరణ,భూ వివాదాల పరిష్కారం జరుగుతుందని చండూరు ఆర్‌డిఓ శ్రీదేవి తెలిపారు.నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మండలంలోని కుందేలు తిరుమలగిరి గ్రామంలో శుక్రవారం ఆర్‌డిఓ ఆధ్వర్యంలో భూ రీ సర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎవరికైనా భూములకు సంబంధించి హద్దు సమస్యలు,పట్టాల్లో తప్పులు,వివాదాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, అటువంటి భూములను రీ సర్వే చేసి శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు.రైతులు,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆంజనేయులు,ఉప సర్పంచ్,ఆర్ఐ, ల్యాండ్ సర్వేయర్లు,జీపీవోలు,రెవెన్యూ సిబ్బంది,రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 31 వరకు పింఛన్లకు దరఖాస్తు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** చేయూత, సామాజిక భద్రతా ఫించన్లకు ఈనెల 31 వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. ఝాన్సీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీతకార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ డిసిజ్, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న అర్హులకు మాత్రమే కొత్తగా ఫించన్లు మంజూరు చేయనున్నట్లు వివరించారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత గ్రామ పంచాయితీ కార్యాలయంలో అవసరమైన ధృవపత్రాలను జతచేసి ఈనెల 31లోగా సమర్పించాలని కోరారు. ఇప్పటికే గ్రామ పంచాయితీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించిన వారు తిరిగి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు.

## మున్సిపల్ ఉద్యోగి చింతల విజయ్ మృతిపట్ల సంతాపం



**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి మున్సిపాలిటీ ఔట్ సోర్సింగ్ శానిటేషన్ విభాగంలో ఉద్యోగిగా పనిచేస్తున్న చింతల విజయ్ శుక్రవారం 21/08/2026న ఆకస్మికంగా మృతి చెందారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె.చంద్ర ప్రకాష్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, చింతల విజయ్ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారికి భువనగిరి మున్సిపాలిటీ తరపున అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాలత్యా వెంకటేశ్, కోఆప్షన్ సభ్యులు పల్లెర్ల యాదగిరి, నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిఓ నంబర్ 97 రద్దు చేయాలి

**ప్రజాపక్షం/నాంపల్లి:** జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ యువజన నాయకుడు బుడిగపాక గోవర్ధన్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యను శక్తి (స్కిల్ హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషియేటివ్స్) విభాగంలో విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని అన్నారు.పాలిటెక్నిక్ కళాశాలలను పీపీపీ మోడల్‌లోకి తీసుకెళ్లడం వల్ల ప్రభుత్వ విద్యా సంస్థలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టే ప్రమాదం ఉందని, ఇదే జరిగితే పేద, మధ్య తరగతి విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# హత్య నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కొండమల్లేపల్లిలోని నాగార్జున కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డిని అత్యంత కిరాతకంగా చంపిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి కోరారు. రూపారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ ట్రస్మా, రస్మా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో, డీఎస్పీ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి, కందాల శ్రీనివాసచారి, కేకే జయరాజన్, ఓరుగంటి శ్యాంసుందర్, శ్రీపతి శ్రీనివాస్, పెంట రాజు, శ్రీనివాస్‌రెడ్డి, కందుల మధుసూదన్‌రెడ్డి, రియాజ్ మోహినుద్దీన్, బోనాల రాంరెడ్డి, వర ప్రసాద్, సైదులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా మల్లేపల్లి మండల కేంద్రంలోని నాగార్జున గ్రామర్ స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి దారుణ హత్యను ఖండిస్తూ చిట్యాల పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్న సంఘం(ట్రస్మా) ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీని చేపట్టారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు భద్రత కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ స్థానిక పోలీసులకు, మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మండల శాఖ అధ్యక్షులు ఎండి జమీరొద్దీన్, నాయకులు గట్టు అలెగ్జాండర్‌రెడ్డి, పెద్ది నరేందర్, జె వేణుగోపాల్‌రెడ్డి, ప్రకాష్, బొడిగె రవి, బొడిగె విజయ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో పదో తరగతి విద్యార్థుల చేతిలో ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకు గురైన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ రికగ్నైజ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టెస్మా) పిలుపుమేరకు శుక్రవారం ప్రైవేట్ పాఠశాలల బంద్ పాటించాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టె నాగరాజు, వాగ్దేవి స్కూల్ కరస్పాండెంట్ బాలజ్యోతిబాబు, యండిఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు, ఎఐ పింగళి నర్సిరెడ్డి, గ్రీన్‌వుడ్ స్కూల్ ఇన్‌ఛార్జి మారయ్య, విశ్వతేజ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు, సాయితేజ, చారి, రాజేష్, చైతన్య, తిరపతయ్య, శరత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట :** రూపారెడ్డి హత్యను నిరసిస్తూ శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల బంద్ కార్యక్రమం నిర్వహించారు. అన్ని పాఠశాలల యాజమాన్యాలు,ఉపాధ్యాయుని ఉపాద్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం నుండి సుభాష్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరెస్పాండెంట్స్ టి.మల్లిఖార్జున్, జె.మార్టిన్, జి.నరేందర్ రెడ్డి, కనకచారి, నాగరాజు, శ్రీధర్ ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పాఠశాల ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యను నిరసిస్తూ స్థానిక క్లాక్ టవర్ సెంటర్‌లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఒక విద్యావేత్తగా,సమాజం పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేసిన రూపారెడ్డి మరణం తీవ్రంగా కలచివేసిందని డీవైఎఫ్ఐ నాయకులు ఆవేదన వ్యక్తం





చేశారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు కట్ట ప్రభాత్,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలాది కార్తీక్,గుండాల నరేష్,నాయకులు కార్లపూడి రాము పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ః** నల్లగొండ జిల్లా కొండమల్లెపల్లి గ్రామంలోని నాగార్జున పాఠశాల ప్రిన్సిపల్ రూపారెడ్డి దారుణ హత్యకు గురి కావడం పట్ల యునైటెడ్ ట్రస్మా, తెలంగాణ ప్రైవేట్ టీచర్ అండ్ లెక్చరర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి హరి, ఆర్.ప్రకాష్ రెడ్డి, పగడాల ఉపేందర్ రెడ్డి, రామసాని శ్రీనివాస నాయుడు, ఖమ్మంపాటి బిక్షపతి, గాలి రమేష్, మారం లింగారెడ్డి, వెంపటి అజయ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నకిరేకల్** :ఉపాధ్యాయుల భద్రతకు ప్రభుత్వ స్థాయిలో కఠిన చర్యలు తీసుకోవాలని ట్రస్మా నాయకులు డిమాండ్ చేశారు. కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను ఖండిస్తూ నకిరేకల్ పట్టణంలో ట్రస్మా ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు మండల శాఖ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ చేశారు. ఈకార్యక్రమంలో ట్రస్మా మండల గౌరవాధ్యక్షుడు మారుపాక నర్సయ్య,కార్యదర్శి బి.కన్నయ్యగౌడ్,ఉపాధ్యక్షుడు నాగరాజు, సహాయ కార్యదర్శి గుడుగుంట్ల శంకర్ పాల్గొన్నారు.





## విద్యార్థి దశ కీలకమైనది

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలోని పడాల ముత్యాలు మెమోరియల్ పాఠశాలలో సామాజిక అవగాహన కార్యక్రమలలో భాగంగా శుక్రవారం నల్లగొండ జిల్లాలోని కొండ మలేపల్లి నాగార్జున కాన్సెప్ట్ గ్రామార్ హై స్కూలులో జరిగిన సంఘటన కు నిరసనగా పాఠశాలలో పిల్లలు, ఉపాధ్యాయుల చేత కోవ్వోత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలో పిల్లలు క్రమశిక్షణగా ఉండాలని, గురువుల పట్ల సమాజంపట్ల, పెద్దల పట్ల, గౌరవంగా ఉండాలని సూచిస్తూ, పిల్లలకు, విద్యార్థుల తల్లి దండ్రులకు, సమాజానికి ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసింహా రెడ్డి సందేశం అందచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## సింగపూర్ ఎడ్యుకేషన్ ఎక్స్ క్లోజర్ విజిట్‌కు జిహెచ్ఎం శ్రీనివాస్ ఎంపిక

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా కొనసాగుతున్న రాపెల్లి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సింగపూర్ ఎడ్యుకేషన్ ఎక్స్పోజర్ విజిట్‌కు ఎంపికయ్యారు. ఎంపిక కావడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి, తుర్కపల్లి మండల ఎంఈఓ మంజూషా రాణి, గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాలు నాయకులు, హర్షాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ ఈ నవీన్ నికోలాస్ జారీ చేసిన రూల్ ప్రకారం సింగపూర్ పర్యటనకు ఎంపికైన 29 మంది హెడ్మాస్టర్లు స్కూల్ అసిస్టెంట్లు సెకండరీ గ్రేడ్ టీచర్ల జాబితాలో శ్రీనివాస్ కి స్థానం లభించింది. సింగపూర్ పర్యటన కార్యక్రమం సెప్టెంబర్ 12 నుండి 19 వరకు ఉంటుందని తెలిపారు.

## కలశ్ వందన్ అభియాన్‌ను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/దేవరకొండ;** బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కలశ్ వందన్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్ 650వ జయంతిని పురస్కరించుకొని బిజెపి ఎస్సి మోర్చా దేశ వ్యాప్తంగా కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా అన్నారు. సంత్ రవిదాస్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని, కుల, వర్గ భేదాలకు అతీతంగా సమాజంలో ఐక్యత, సోదరభావం, సామర్థ్యాన్ని పెంపొందించడమే అని అన్నారు. ఈనెల 23న హైదరాబాద్ నాంపల్లి లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో తెలంగాణలోని 33 జిల్లాలకు పవిత్ర కలశాల పంపిణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని ధైర్యపురి గ్రామం దేవులా తాండాకు చెందిన వాంకుడోతు గోపి ఇటీవల కాలంలో అకాల మరణం చెందాడు. మృతుడి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో ఆ గ్రామ సర్పంచ్ వాంకుడోతు అనితా దాసు ద్వారా విషయం తెలుసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీ మహాలక్ష్మి ఇన్‌ఫ్రాడెవలపర్స్ అధినేత కల్లెం వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం దేవులా తాండాకు చేరుకొని మృతుడి కుటంబాన్ని పరిమర్శించి, తన ప్రగాఢ సానుబూతిని తెలిపారు. అదే విధంగా మృతుడి భార్య వాంకుడోతు సరోజకు యాబై వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాంకుడోతు అనితా దాసు, ఉపసర్పంచ్ చందర్ నాయక్, మాజీ సర్పంచ్ బాల్‌సింగ్ ఉన్నారు.



# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం













**ప్రజాపక్షం/నకిరేకల్:** శ్రావణ మాసం సందర్భంగా నకిరేకల్‌లో ఉద్దీపణ వైస్‌చైర్మన్ వేముల పుష్పక్క స్వగృహంలో శుక్రవారం శ్రీ వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల,నకిరేకల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రజిత,గాజుల సుకన్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నడిగూడెం:/చిట్యాల/సూర్యాపేట కలెక్టరేట్ ః/భూదాన్ పోచంపల్లి /చౌటుప్పల్ /మర్రిగూడ:** మండలాల వ్యాప్తంగా ఉన్న దేవాలయాలలో భక్తులు వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తి పారవశ్యంతో జరుపుకున్నారు. దేవాలయాలన్నీ మహిళా భక్తులతో కిటకిటలాడాయి.



